


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 13 జూలై 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2




## ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడిగా మీలా మహదేవ్ ఏకగ్రీవ ఎన్నిక

- ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా మళ్లీ మీలా మహదేవ్ ఏకగ్రీవ ఎన్నిక
- పూర్తి కమిటీ త్వరలో ప్రకటించనున్నట్లు అధ్యక్షులు మీలా మహదేవ్ వెల్లడి



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడిగా మీలా మహదేవ్ ఏకగ్రీవంగా మళ్లీ ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026 నుండి 2028 వరకు 2 సంవత్సరములకు గాను పలువురు ఏకగ్రీవంగా మీలా మహదేవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ఆర్యవైశ్య కళ్యాణ మండప మిగతా కమిటీ త్వరలో ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సుమారు 50 లక్షల రూపాయలతో ఆర్యవైశ్య కళ్యాణ మండపం అన్ని హంగులతో రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు. నూతన నిర్మాణానికి సుధాకర్ పివిసి 10 లక్షల రూపాయల విరాళం, అనంతుల జనార్ధన్ కుటుంబ సభ్యులు 15 లక్షల రూపాయలు, మీలా మహదేవ్ కుటుంబ సభ్యులు 15 లక్షల రూపాయలు, ఆర్యవైశ్య కళ్యాణ మండప కమిటీ సభ్యులు 10 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఇప్పటికే విద్యుత్తు అలంకరణ, ఏసీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో మిగతా పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సూర్యాపేటలోని ఆర్యవైశ్యులందరూ మీ వివాహ శుభకార్యాలకు ఆర్యవైశ్య కళ్యాణమండపం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం మాజీ ప్రధాన కార్యదర్శి లు కొత్త ఆంజనేయులు, రాచర్ల కమలాకర్, స్వామి బుచ్చయ్య, కమిటీ సభ్యులు గజ్జల జనార్ధన్ ,కుక్కడపు శ్రీనివాస్, స్థల దాతలు వెంపటి లక్ష్మీ కాంతారావు, కిరణ్, పూర్ణ చందర్, సబ్యులు గుడిపాటి నాగేశ్వరరావు, బ్రహ్మదేవర వెంకన్న, చల్లా సత్యనారాయణ, మొరిశెట్టి కోటేశ్వరరావు, బ్రాహ్మణ పల్లి బాలచంద్రుడు, పబ్బా రామమూర్తి , మొరిశెట్టి కోటేశ్వరరావు, మీలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## యువత స్వయం ఉపాధి లో రాణించాలి





భానుపురి/సూర్యాపేట టౌన్

నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు వేచి చూడకుండా స్వయం ఉపాధితో యువ వ్యాపారవేత్త లు గా తయారు కావాలని సూర్యాపేట మున్సిపల్ ఛైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలని లో సూర్యాపేట శ్రీ వాసవి సేవాసమితి జిల్లా సహాయ కార్యదర్శి తప్పి హైమావతి అనిల్ కుమార్ లు నూతనంగా ఏర్పాటు చేసిన హైమావతి కిరాణడ జనరల్ స్టేషనరీ స్టోర్ ను సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం హైదరాబాద్,విజయ వాడ జాతీయ రహదారి పై ఉమ్మడి రాష్ట్రాల సరిహద్దులో ఉండి వాణిజ్య పరం గా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇప్పటికే సూర్యాపేట జిల్లా కేంద్రంలో హైదరాబాద్, విజయవాడ కు తీసిపోని విధంగా కార్పోరేట్ సంస్థలు ఏర్పాటు చేసి వ్యాపార ,వాణిజ్య పరంగా తమ సేవలను అందిస్తుందని తెలిపారు. నాణ్యమైన వస్తువులతో వినియోగ దారుల మన్ననలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, శ్రీ వాసవి సేవాసమితి గౌరవ సలహాదారులు గోపారపు రాజు,ప్రధాన కార్య దర్శి దేవరశెట్టి నాగరాజు ఆర్యవైశ్య మహాసభ నాయకులు సోమా వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న,మిట్టపల్లి రమేష్,వనమా కృష్ణమూర్తి, మొరిశెట్టి సత్య నారాయణ, నాయకులు వీరు నాయుడు, బూర వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, మనోజ్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట హోటల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటలో హోటల్ యజమానులు ఐకమత్యంతో పనిచేస్తూ అసోసియేషన్ ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక స్టార్ బ్యాంకెట్ హాల్ లో సూర్యాపేట హోటల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. తాజా మాజీ అధ్యక్షులు జానకిరాములు అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రామమూర్తిలు మాట్లాడుతూ అసోసియేషన్ బలంగా ఉన్నప్పుడే హోటల్ యజమానుల సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ హోటల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా పానుగంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చీర్యాల నరేష్, కోశాధికారి గా వనం మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా రమేష్ శెట్టి, లతీఫ్ , ప్రచార కార్యదర్శులు గా రాము, దయాకర్, గిరి, శ్రీనివాసులును ఎన్నుకున్నారు. కార్యదర్శి గా సాంబయ్య, మధు కమిటీ సభ్యులుగా ప్రవీణ్, బాబా, పవన్, సుధా కిషోర్, వెంకటేశ్వర్లు, సాయి, లక్ష్మణ్, లింగం, రాఘవ శెట్టి, సైదులు, హరిప్రసాద్ నాగరాజు, సలహాదారులుగా సింగరికొండ రవీందర్, పాండయ్య, ప్రభాకర్ పరమేష్, రాము, సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విద్యాభివృద్ధిలో గోపరాజు కళారాణి సేవలు అభినందనీయం

-ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి



భానుపురి/సూర్యాపేట టౌన్

విద్యాభివృద్ధిలో రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం గోపరాజు కళారాణి అందించిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో జూన్ 30న ఉద్యోగ విరమణ పొందిన చివ్వెంల జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం గోపరాజు కళారాణి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభతో పాటు వారి మనవరాలు శ్లోక సహస్ర మొదటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోపరాజు కళారాణి కేశవరావు దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.సుదీర్ఘ కాలం పాటు కళారాణి అందించిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంఈవోలు శ్రీనివాస్ గౌడ్, చక్రు నాయక్, లింగయ్య, బాలు నాయక్ శాంతయ్య, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, శ్రీహర్ష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే గిన్నీస్ రికార్డులో పేట విద్యార్థుల ప్రతిభ అబినందనీయం







-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

-కరాటే గిన్నీస్ రికార్డులో పేటకు చెందిన 16 మంది కరాటే విద్యార్థులు, మాస్టర్లు

భానుపురి/సూర్యాపేట టౌన్

ఏప్రిల్ 26న గచ్చిబౌలిలో విజన్ మార్షల్ ఆర్ట్స్, జె.ఆర్.అకాడమీ ఆధ్వర్యంలో 10 రాష్ట్రాల నుంచి 1500మంది కరాటే మాస్టర్లతో నిర్వహించిన కరాటే ప్రదర్శనలో సూర్యాపేటకు చెందిన 16మంది కరాటే విద్యార్థులు, మాస్టర్లు పాల్గొని గిన్నీస్ రికార్డు సాధించడం అభినందనీయమని ఏఐసీసీ సబ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్సు వారు 16మందికి పంపించిన సర్టిఫికెట్స్, బెల్టులను ఆదివారం స్థానిక బేబిమూన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు, మాస్టర్లకు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థినీలు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరాటే మాస్టర్ చిన్న తమ విద్యార్థులను ప్రపంచస్థాయి వేదికలకు పరిచయం చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎల్మినేటి అభినయ్. కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్రెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, దరావత్ వీరన్న నాయక్, కరాటే మాస్టర్లు జె.వి.రమణ (చిన్నా), ఆర్.సంతోష్, ఎన్.నిఖిల్, జె.రిషి, ప్రశాంత్, వినయ్, యోగానంద్, లేడీ కోచ్ అక్షర తదితరులు పాల్గొన్నారు.

# కోటి రతనాల సాహిత్య వీణ పుస్తక ఆవిష్కరణ

భానుపురి/సూర్యాపేట టౌన్

పుస్తకం అమ్మ వంటిదని... ప్రస్తుత సమాజంలో సాహిత్యం, వ్యాసాలు రాసే రచయితలు రావడం శుభ పరిణామమని, రచనలకు సమాజాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే శక్తి ఉందని ప్రొఫెసర్ బెల్లి యాదయ్య కొనియాడారు. కవి రచయిత డాక్టర్ మెంతబోయిన సైదులు రచించిన కోటి రతనాల సాహిత్య వీణ పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్వి డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో నిర్వహించిన పుస్తకావిష్కరణ సభకు ప్రొఫెసర్ దాశరథుల నర్సయ్యతో కలిసి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ... కోటి రతనాల సాహిత్య వీణ పుస్తకం.. నేటి యువతను ప్రభావితం చేస్తుందని, వర్ధమాన కవి రచయితలకు స్ఫూర్తిగా నిలుస్తుందని



అభినందించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి అంచెలు అంచెలుగా డాక్టరేట్ సాధించిన మంతబోయిన సైదులు భవిష్యత్తులో సమాజానికి మరిన్ని పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. పుస్తకావిష్కరణ సభలో ప్రొఫెసర్ ఏ పున్నయ్య, మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ హసేన, తుంగతుర్తి సాహితీ వేదిక అధ్యక్షులు గుండ గాని శ్రీనివాస్, సిహెచ్ రామలింగారెడ్డి, డాక్టర్ ఐ రజిని, రాచకొండ ప్రభాకర్, మెంటబోయిన సింహాద్రి, మేడల రమేష్, మట్టపల్లి శ్రీశైలం, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్



ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఆదివారం సూర్యాపేట పట్టణం లోని 29, 35, 36, 42 వార్డులో సర్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి రోజు కనీసం 2,500 ఫారాల లక్ష్యంతో పని చేసి, నిర్దేశిత గడువులోగా పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లు సకాలంలో ఫారాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓ లు ఇంటింటికి తిరిగి ఫారం నింపాలని చెప్పారు. ఓటర్ల సంతకాలను చెక్ చేసుకోవాలని, మ్యాపింగ్ కరెక్ట్ గా చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు తహసిల్దార్ సాయి గౌడ్, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# వివరాలు పక్కాగా నమోదు చేయాలి

-ఏ ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

-అదనపు కలెక్టర్ బి. హరిసింగ్

భానుపురి/తిరుమలగిరి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదివారం తిరుమలగిరి మండలకేంద్రంలో పర్యటించి సర్వే జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. స్వయంగా షాపులకు, ఇండ్లకు వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు సేకరిస్తున్న విధానాన్ని దగ్గరుండి గమనించారు. సర్వేలో భాగంగా అడిగే ప్రశ్నలకు ప్రజలందరూ సహకరించి, సరైన సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని ఎన్యుమరేటర్లను, సూపర్వైజర్లను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా సర్వే చేయాలని, ఏ ఒక్క ఇల్లు, షాపులు కూడా మిస్ కావద్దని సూచించారు. డేటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం నిర్దేశించిన సమయంలోగా సర్వే పూర్తి చేయాలని, సమయం దగ్గర పడుతున్నందువలన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి--యువతకు అరుణోదయ నాగన్న జీవితం, పాటలు స్ఫూర్తిదాయకం

-పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి

భానుపురి/సూర్యాపేట టౌన్

ప్రజా గాయకుడు, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న చిత్రపటానికి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, కామ్రేడ్ నాగన్న గత ఐదు దశాబ్దాలుగా ప్రజా గాయకుడిగా, విప్లవ సాంస్కృతిక యోధుడిగా తన కంచు కంఠంతో ప్రజలను చైతన్యపరిచి సమాజ మార్పు కోసం పాటను పోరాట ఆయుధంగా మలిచారని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలోని పేద కుటుంబంలో జన్మించిన నాగన్న చిన్ననాటి నుంచే శ్రమజీవుల కష్టాలను అనుభవించారని తెలిపారు. పశువుల కాపరిగా, వ్యవసాయ కూలీగా, తాటి చెట్లు ఎక్కే కార్మికుడిగా, దర్జీగా పనిచేస్తూనే ప్రజల జీవితాలను అర్థం చేసుకుని, తన గానాన్ని ప్రజల విముక్తి కోసం అంకితం చేశారని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కాలంలో విప్లవ ఉద్యమాల ప్రభావంతో ఉద్యమ



జీవితాన్ని ఎంచుకున్న నాగన్న తన పేరు, కీర్తి కోసం కాకుండా ప్రజల కోసం మాత్రమే పాట పాడారని అన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాలకు తన గానంతో స్ఫూర్తినిచ్చారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం, విద్యుత్ ఛార్జీల పెంపు వ్యతిరేక ఉద్యమం, రైతాంగ, కార్మిక, విద్యార్థి ఉద్యమాల్లో నాగన్న పాటలు ప్రజలను చైతన్యపరిచి పోరాటాలకు బలాన్ని చేకూర్చాయని కొనియాడారు. కళ కళ కోసం కాదు.కళ ప్రజల కోసం అనే ఆదర్శాన్ని జీవితాంతం ఆచరించిన కామ్రేడ్ అరుణోదయ నాగన్న జీవితం, పోరాటం, పాటలు నేటి విద్యార్థి--యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు మందడి శ్రీధర్, సాయి ,మహేష్, నవీన్, ప్రవీణ్, వినయ్, రవి, భార్గవ్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

భానుపురి/సూర్యాపేట టౌన్

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్) లో రూ. 40.00 లక్షల 57 వేల విలువైన 90 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఇప్పటివరకు సూర్యాపేట నియోజకవర్గంలో మా ద్వారా 441 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వాటి విలువ 1,85,15,000/- రూపాయలను, (లెటర్ ఆఫ్ క్రెడిట్) 48,10,000/- రూపాయలు మొత్తంగా 2 కోట్ల 33 లక్షల 25 వేల రూపాయలను సహాయ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వందలాది మంది పేద,



మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, ఛివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, ఆత్మకూర్ (ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్ర రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన హేమచందర్

-హేమచందర్ పదవి విరమణ విద్యారంగానికి తీరని లోటు



భానుపురి /సూర్యాపేట టౌన్

తన 30యేళ్ళ పదవి కాలంలో వివిధ ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్గా, ప్రిన్సిపల్గా, ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీగా చకిలం హేమచందర్ ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారని ఇంటర్ ఇంటర్ విద్యా జేఏసి చైర్మన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. ఆదివారం స్థానిక విజయ్ బాంకెటోల్లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన చకిలం హేమచందర్ పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. చకిలం హేమచందర్ తన పదవి కాలంలో విద్యార్థులకు, అధ్యాపకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండేవారన్నారు. ప్రతి సమస్యను సులువుగా తీసుకొని పరిష్కరించేవారని సహ ఉద్యోగులకు ఆయన అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన పదవి విరమణ ఇంటర్ బోర్డుకు తీరని లోటు అయినప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం కాబట్టి ఆయన బావి జీవితం సుఖ సంతోషాలతో తూలతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్ పెరుమాళ్ళ యాదయ్య, శాగంటి శ్రీనివాస్, చిత్రం యాదగిరి, భానునాయక్, యర్ర అంజయ్య, సులోచనరాణి, డి.విజయనాయక్, ప్రసాద్, సైదులు, హేమ్లానాయక్, ఆర్.అవిలయ్య, కె.రామదాసు, గొడిశాల అశోక్, కర్నాటి శ్రీనివాస్, గునగంటి వెంకటేశ్వర్లు, గోరెంట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





భానుపురి/యాదాద్రి భువనగిరి

రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. వలిగొండ మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, డి.ఏ.పీ.తో పాటు ఇతర ఎరువుల నిల్వల వివరాలను దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం షాపులో యూరియా, డి.ఏ.పీ. ఎంత మేరకు నిల్వ ఉందో, ఇప్పటివరకు రైతులకు ఎంత మేరకు విక్రయించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నేరుగా దుకాణానికి వచ్చి ఎరువులు కొనుగోలు చేస్తున్నారా లేదా ఫర్టిలైజర్ యాప్‌లో ముందస్తుగా బుక్ చేసుకున్న వారికి మాత్రమే విక్రయిస్తున్నారా అనే విషయాన్ని స్వయంగా ఫర్టిలైజర్ యాప్‌లో పరిశీలించి ధృవీకరించారు. ఎరువుల విక్రయాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఏ పంటల సాగు కోసం ఎక్కువగా విత్తనాలు కొనుగోలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నీనో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగలపత్తి, కందులు, ఇతర ప్రత్యామ్నాయ పంటలఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. యూరియా కోసం మీ సేవ ద్వారా రైతులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిల్వలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎలాంటి కృత్రిమ కొరత లేదా అక్రమ నిల్వలు జరగకుండా నిరంతరం తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.